గాంధీనగర్ మిర్చికి ఘాటెక్కువ

- సుమారు 400 ఎకరాల్లో సాగు
- పలు ప్రాంతాల నుంచి వచ్చి కొనుగోలు
- ఈయేడు తగ్గిన ధర
- నష్టపోతామంటున్న రైతులు



7

ఆంధ్రజ్యోతి, ఏబీఎన్ డైరెక్టర్

కనకదుర్గకు ఘన నివాళి



ఆంధ్రజ్యోతి, ఏబీఎన్ డైరెక్టర్ వేమూరి కనకదుర్గ నాలుగో వర్ధంతి సందర్భంగా ఆదివారం కరీంనగర్ యూనిట్ కార్యాలయంలో బ్రాంచి మేనేజర్ కల్లెపు సంపత్‌రెడ్డి ఆధ్వర్యంలో నివాళులర్పిస్తున్న సిబ్బంది

బీఆర్ఎస్ సభకు తరలిన నాయకులు



బీఆర్ఎస్ రజతోత్సవ సభకు వెళుతున్న బస్సుకు మంథనిలో జెండా ఊపి వాహనాలను ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు

8

- వేలం పేర దందా...
- బ్యాంకు అధికారులు, అప్రైజర్ల మిలాఖత్
- బినామీలతో తక్కువ ధరకే బంగారం కొట్టేస్తున్న వైనం
- తాకట్టుదారులకు కుచ్చుటోపి...

బంగారం తాకట్టులో గోల్‌మాల్



కోల్‌సిటీ, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): అత్యవసర పరిస్థితుల్లో కుటుంబ సభ్యుల బంగారాన్ని ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులు, గోల్డ్‌లోన్ సంస్థల్లో తాకట్టు పెట్టి రుణం తీసుకుంటాం. తిరిగి రుణం చెల్లించని పక్షంలో బ్యాంకులు బంగారం వేలం పేరిట గోల్‌మాల్ దం దాకు తెరలేపుతున్నారు. ఓపెన్‌యాక్షన్ జరుగకుండా బ్యాంకులు, గోల్డ్‌లోన్ సంస్థ అధికారులు, అప్రైజర్లు కలిసి ఒక రేటు కట్టి తాకట్టు దారులకు కుచ్చు టోపి పెడుతున్నారు. లక్షల రూపాయల బంగారాన్ని బినామీ లతో కొట్టేస్తున్నారు. ఇప్పటివరకు ప్రైవేట్ గోల్డ్ లోన్ సంస్థల్లోనే ఈ తరహా దందా జరుగగా ఇప్పుడు ప్రభుత్వరంగ బ్యాంకులకు సైతం పాకింది.

జిల్లాలో ప్రభుత్వ రంగ, కో ఆపరేటివ్ బ్యాంకులు, ప్రైవేట్ గోల్డ్‌లోన్ సంస్థలు బంగారాన్ని తాకట్టు పెట్టు కుని రుణాలు ఇస్తున్నాయి. రామగుండం పారిశ్రామిక ప్రాంతంతోపాటు పెద్దపల్లి, సుల్తానాబాద్, మంథని ప్రాంతాల్లో ప్రైవేట్ గోల్డ్‌లోన్ సంస్థలున్నాయి. ఒక్క రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోనే ప్రైవేట్ గోల్డ్ లోన్ సంస్థలకు చెందిన పది కంపెనీలు ఉన్నాయి. ఒక్కో కంపెనీకి ఏరియాల వారీగా మూడు నాలుగు బ్రాంచ్‌లు ఉన్నాయి. తమిళనాడు కేంద్రంగా పని చేసే రెండు కంపెనీలకైతే ఐదు నుంచి ఆరు బ్రాంచ్‌లు ఉన్నాయి. ప్రభుత్వరంగ సంస్థ బ్యాంకుల్లోనైతే అకౌంట్ ఉన్న ఖాతాదారుల బంగారాన్ని తాకట్టు పెట్టుకుని రుణాలు ఇస్తారు. అప్రైజర్(బంగారం మదింపు చేసే వారు) లెక్కగట్టిన ఆభరణాల్లోని బంగారం విలువ, బరువు, నాణ్యతను బట్టి ఇవ్వాల్సిన రుణం మొత్తాన్ని నిర్ణయిస్తారు. ఆ బంగారం విలువలో 75శాతం వరకు రుణం ఇచ్చి మిగతా 25శాతాన్ని బ్యాంకులో మార్టిగేజ్ కింద లెక్కకడుతారు. రుణాలు ఇచ్చే సమయంలో వ్యాల్యువేషన్ చార్జీలు, లోన్ ప్రాసెసింగ్ చార్జీలను వసూలు చేస్తారు.

ప్రైవేట్ సంస్థల్లోనైతే ఖాతాలు లేకున్నా ఆభరణా లపై రుణాలు ఇస్తారు. ఈ రుణాలు ఇచ్చే సమ యంలో తిరిగి చెల్లించే గడువును నిర్దేశించి వడ్డీ లెక్క గడతారు. అదే సమయంలో గడువులోగా చెల్లించక పోతే బంగారం వేలం వేసేలా అగ్రిమెంట్ చేసుకుం టారు. దీన్ని అదునుగా బంగారం వేలం జరుగుతుంది. ప్రభుత్వరంగ బ్యాంకుల్లోనైతే రెండు మూడు సార్లు నోటీసులు ఇచ్చి, పత్రిక ప్రకటనలు ఇచ్చి వేలం వేస్తారు. ప్రైవేట్ సంస్థల్లో నోటీసులు ఇచ్చి నేరుగా వేలం వేస్తున్నారు. ఇక్కడే అసలు దందా మొదలవు తుంది. ఈ వేలం పాటల్లో ఇతరులు పాల్గొనకుండా బ్యాంకు అధికారులు, అప్రైజర్లు ఏకమవుతున్నారు. వేలంకు కొంత సమయం ముందే తాకట్టుదారులను పిలిచి కౌన్సెలింగ్ ఇస్తున్నారు. ఫలాన అధికారికి మీ ఆభరణం నచ్చింది, ఆయన తీసుకునేందుకు ఆసక్తిగా ఉన్నాడని, విలువ ఎక్కువ ఇస్తాడని

(మిగతా 8వ పేజీలో)

ప్రైవేట్ వైద్యులు వర్సెస్ డీఎంహెచ్‌వో

- ఆసుపత్రి ఉద్యోగిపై దౌర్జన్యం చేసిన డీఎంహెచ్‌వోపై కేసు
- విధులకు ఆటంకం కలిగించారని డీఎంహెచ్‌వో ఫిర్యాదు
- వైద్యులు, కాంగ్రెస్ నాయకుడిపై కేసు

6

దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి



మాట్లాడుతున్న సాయిబాబు

గోదావరిఖని, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మే 20న తలపెట్టిన బంద్‌లో సింగరేణి, ఎన్‌టీపీసీ, ఆర్ఎఫ్‌సీఎల్ ఉద్యోగులు పాల్గొని విజయ వంతం చేయాలని సీఐటీయూ జాతీయ కోశాధికారి ఎం సాయిబాబు పిలుపుని చ్చారు. ఆదివారం గోదావరిఖనిలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన సదస్సులో ఆయన మాట్లాడుతూ దేశంలో సరళీకృత ఆర్థిక విధానాలు అమలు చేస్తున్న నరేం ద్ర మోదీ నేషనల్ మోనిటైజేషన్ పైప్‌లైన్ పేరుతో ప్రభుత్వరంగ సంస్థలను కారు చౌకగా కొని క్యాప్టల్ ధారదత్తం చేస్తున్నా యని, సింగరేణి వంటి సంస్థలకు బొగ్గు బ్లాకులను కేటాయించకుండా విస్తరణకు అడ్డుపడుతుందన్నారు. 29 కార్మిక చట్టా లను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి కార్మికుల హక్కులను కాలరాసేం దుకు ప్రయత్నం చేస్తుందని, దేశ సంప దను ఆదాని, అంబానీలకు దోచిపడు తుందని ఆయన ఆరోపించారు. 8గంటల పని విధానాన్ని తీసివేసి కార్మికులచే 12 గంటల వరకు పని చేయించుకోవడానికి బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అమలు చేయడా నికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు ముమ్మరం చేసిందన్నారు. దీని వల్ల కార్మికులు సమ్మె చేసే హక్కును కూడా కోల్పోతారన్నారు. మే 20న జరిగే సమ్మెలో ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థల కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. భూపాల్, తుమ్మల రాజారెడ్డి, మంద నర్సింహారావు, మధు, కుమారస్వామి, శ్రీనివాస్, బిక్షపతి, ముత్యంరావు, జ్యోతి పాల్గొన్నారు.

- ప్రమాదాలకు నిలయంగా సుల్తానాబాద్ ఆర్టీసీ బస్టాండ్
- రాజీవ్ రహదారికి దిగువన బస్‌స్టేషన్
- లోపలకు, బయటకు వస్తున్న క్రమంలో ప్రమాదాలు
- పట్టించుకోని అధికారులు, పాలకులు

డేంజర్ స్పాట్



బస్టాండ్ నుంచి రాజీవ్ రహదారి పైకి వస్తున్న బస్సు

సుల్తానాబాద్, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్, పెద్దపల్లి మధ్యలో ఉన్న సుల్తానా బాద్ ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతం ప్రమాదాలకు నిలయంగా మారింది. ఎక్కువ ప్రమాదాలు ఈ ప్రాంతంలోనే చోటుచేసుకుంటున్నాయి. ప్రమాదాల నివారణకు అధికారులు శాశ్వత పరి ష్కారాలు చూపడం లేదు. పోలీస్‌లు, ఆర్టీసీ అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలున్నాయి. ముఖ్యంగా పట్టణం మధ్య నుంచే రాజీవ్ రహదారి ఉండడం, బైపాస్ లేకపోవడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటు న్నాయి. పట్టణం ప్రారంభమయ్యే శాస్త్రినగర్ నుంచి చెరువు కట్ట వరకు ఏదో ఒక చోట నిత్యం యాక్సిడెంట్లు చోటుచేసుకుంటున్నాయి.

ఎత్తుగా రహదారి... దిగువన బస్‌స్టేషన్

దాదాపు నలభై ఏళ్ళ క్రితం సుల్తానాబాద్ బస్టాండ్‌ను నిర్మించారు. అప్పుడు ఉన్న రోడ్డును ఆనుకుని నాటి ప్రయాణికుల సంఖ్య, జనాభాకు అనుకూలంగా ఆరు ప్లాట్‌ఫామ్స్‌లు నిర్మించారు. ప్రస్తుతం హైదరాబాద్, వరం గల్, కరీంనగర్, మంథని, రామగుండం, మంచి ర్యాల, ఆసిఫాబాద్, మహారాష్ట్ర మార్గంలో సుల్తానాబాద్ ముఖ్య పట్టణంగా ఉంది. నిత్యం వందలాది మంది ప్రయాణికులు ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తున్నారు. ము ఖ్యంగా ఈ ప్రాంతంలో వందకు పైగా రైస్ మిల్లులు, కాటన్ మిల్లులు, ఇటుక బట్టీలు ఇతర అనుబంధ పరిశ్రమలు ఉండడంతో ప్రజల రాకపోకలు ఎక్కువయ్యాయి. పెరిగిన ప్రయాణికులకు అనుగుణంగా బస్సుల రాకపో కలకు బస్టాండ్ అనువుగా లేదు. రాజీవ్ రహదారి నుంచి బస్సులు బస్టాండ్ లోపలకు, బయటకు వచ్చే సందర్భంలో ప్రమాదాలకు గురవుతున్నాయి. బస్‌స్టేషన్ నుంచి బస్సులు వచ్చి వెళ్తున్న సమయంలో డ్రైవర్లకు రాజీవ్ రహదారిపై నుంచి వాహనాలు అగుపించడం లేదు. రోడ్డు పైకి వస్తున్న క్రమంలో వాహ నాలు బస్సులను ఢీకొంటున్నాయి. వాహనాల డ్రైవర్లు సడన్‌గా వేగాన్ని అదుపు చేయలేక ప్రమాదాలు జరుగుతున్నాయి. బస్టాండ్ ప్రాంతంలో ఇరువైపుల అడ్డుగా టేలాలను అధికారులు తొలగించడం లేదు. అసలే ఇరు కుగా ఉండే బస్‌స్టేషన్‌లో మొదటి ప్లాట్‌ఫారం పైనే టేలా వేసుకోవడానికి అను మతించ డంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతు న్నారు. బస్‌స్టేషన్‌లో మూత్రశాలలు, మరుగు దొడ్ల నిర్వహణ అధ్వాన్నంగా ఉన్నాయి. బస్టాండ్ శిథిలావస్థకు చేరడంతో ప్లాట్‌ఫాంపై వేచి ఉన్న ప్రయాణికులపై స్లాబ్ పెచ్చులు ఊడిపడ్డాయి. దీంతో అధికారుల సూచనల మేరకు ప్రమాదకరంగా ఉన్న బస్‌స్టేషన్ పైకప్పు శ్లాబ్‌ను తొలగించి వాటి స్థానంలో రేకులను అమర్చారు.

మందు బాబులకు అడ్డా

సుల్తానాబాద్ బస్టాండ్ రాత్రి వేళ మందుబాబులకు నిలయంగా మారింది. బస్టాండ్ ను ఆనుకుని మద్యం షాపు ఉండ డం, దాని పర్మిట్ రూమ్ కూడా బస్‌స్టేషన్ గోడను ఆనుకుని ఉండడంతో మద్యం సేవించి బస్‌స్టేషన్‌కు వస్తుండడంతో మహిళలకు, విద్యార్థినులకు అసౌకర్యంగా ఉంటోంది. ముఖ్య ంగా రాత్రి వేళ అసాంఘిక కార్యకలాపాలకు బస్టాండ్‌ను అడ్డాగా మార్చుకుంటున్నారు. అయితే ఆకతాయిలు బాలికలను, కాలేజీ అమ్మాయిలను వేధింపులకు గురి చేసే సంఘ టనలు ఎక్కువ అవుతున్నాయి. పోలీస్‌లు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



బస్సును ఢీకొన్న లారీ(ఫైల్)

కుందనపల్లిని కమ్మేసిన బూడిద

అంతర్గాం, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని కుందనపల్లిని శనివారం రాత్రి ఎన్‌టీపీసీ యాష్ పాండ్‌లోని బూడిద కమ్మేసింది. ఎన్‌టీపీసీ యాజమాన్యం యాష్‌పాండ్‌ను కుం దనపల్లి గ్రామానికి సమీపంలో నిర్మించగా యేటా వేసవిలో వీచే ఈదురుగాలులకు యాష్ పాండ్‌లోని బూడిద సమీప గ్రామాలైన కుం దనపల్లి, అక్బర్‌నగర్, మొగల్‌పహడ్, బద్రిపల్లి, ఇందిరమ్మకాలనీ, రాజీవ్ స్వగృహ ప్రాంతాలను బూడిద కమ్మేస్తుంది. ఎన్‌టీపీసీ యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి కారణంగా ప్రజలు నిత్యం బూడి దతో సతమతమవుతున్నారు. పై యాష్ ఏరి యాలో వాటర్ స్ప్రిక్లింగ్ చేసి బూడిద లేవ కుండా యాజమాన్యం చర్యలు చేపట్టడం లేదు. యాష్‌పాండ్‌లోని బూడిద లోడింగ్ కోసం టెండర్లు నిర్వహించి కోట్లాది రూపాయల లాభా లు గడిస్తున్నా ఎన్‌టీపీసీ యాజమాన్యం ఇక్కడి ప్రజల ఆరోగ్యాలను పట్టించుకోవడం లేదు. గతంలో బూడిద సమస్య నుంచి విముక్తి కల్పిం చాలని డిమాండ్ చేస్తూ గ్రామస్థులు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. బూడిదతో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిన యాజమాన్యం పట్టంచుకోవడం లేదని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

పట్టించుకోని కాలుష్య నియంత్రణ మండలి

కుందనపల్లి గ్రామంతోపాటు సమీప గ్రామా ల ప్రజలు బూడిద సమస్యల కారణంగా అనా రోగ్యాల పాలై కాలుష్యం కోరల్లో జీవనాన్ని కొన సాగిస్తున్నా కాలుష్య నియంత్రణ మండలి అధి కారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవే దన వ్యక్తం చేస్తున్నారు. కాలుష్య నియంత్రణ మండలి ఎన్‌టీపీసీపై ఎందుకు చర్యలు తీసుకో వడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఒకవైపు తాగునీటి సమస్య, మరో వైపు బూడిద, రహ దారుల సమస్యలతో ఇక్కడి ప్రజలు ఇబ్బందులు పడుతుండగా ఎన్‌టీపీసీ యాజమాన్యం పట్టిం చుకున్న పాపాన పోలేదని గ్రామస్థులు వాపో తున్నారు. కుందనపల్లి పంచాయతీ ప్రజల సమ స్యలపై ఎన్‌టీపీసీ యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నదని, కలెక్టర్ కోయ శ్రీహర్ష తమ కు ఎన్‌టీపీసీ యాష్ పాండ్ ద్వారా కలుగు తున్న ఇబ్బందిని తొలగించాలని, బూడిద సమస్య నుంచి విముక్తి కల్పించి గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు ఎన్‌టీపీసీని ఆదేశించాలని ప్రజలు కలెక్టర్‌ను వేడుకుంటున్నారు.

కర్రెగుట్టలో నరమేధాన్ని ఆపాలి



నల్ల జెండాలతో ర్యాలీ నిర్వహిస్తున్న న్యూడెమోక్రసీ నాయకులు, కార్యకర్తలు

కళ్యాణ్‌నగర్, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): కర్రె గుట్టల్లో నరమేధాన్ని ఆపాలని ఆదివారం సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో గోదావరి ఖనిలో నల్ల జెండాలతో ర్యాలీ నిర్వహించారు. న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి నరేష్ మాట్లాడుతూ ఛత్తీస్‌గఢ్, తెలంగాణ రాష్ట్ర సరి హద్దుల్లో కర్రెగుట్టలో యుద్ధక్షేత్రాన్ని తలపిస్తుం దని, ఆదివాసీలు, గిరిజనులు ప్రాణాలను అర చేతిలో పెట్టుకుని బతుకుతున్నారని, పోలీసులు జరిపిన ఎదురుకాల్పుల్లో ఇప్పటివరకు 40మంది మావోయిస్టులు, ఆదివాసీలు అంతమైనట్లు సమాచారం ఉందన్నారు. కర్రెగుట్ట ప్రాంతం నుంచి సాయుధ పోలీస్ బలగాలను ఉపసంహ రించుకోవాలని, పోలీసులు అరెస్టు చేసిన ఆది వాసీలను వదలిపెట్టాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు ఆపరేషన్ కగార్‌ను ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. నాయకులు అశోక్, శంకర్, రామకృష్ణ, మంగ, మల్లేషం, రవికుమార్, కొమురయ్య, కాంతయ్య, నారాయణ, ప్రవీణ్, సుధాకర్, రాజనర్సు పాల్గొన్నారు.

నర్సింగ్ కళాశాల నిర్మాణానికి శ్రీకారం



నర్సింగ్ కళాశాలకు ప్రతిపాదించిన స్థలం

కళ్యాణ్‌నగర్, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): సింగరేణి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ కళాశాలకు అనుబంధంగా ఈ ఏడాది గోదావరిఖనిలో ఏర్పాటు చేసిన నర్సింగ్ కళాశాల పక్కా భవన నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. సెక్రర్డ్ హార్ట్ స్కూల్ పక్కన 4.30 ఎకరాల్లో భవన నిర్మాణం చేపట్టడానికి ఓ కాంట్రాక్టర్ పనులను ప్రారంభించారు. నర్సింగ్ కళాశాల నిర్మాణానికి రెండు, మూడు చోట్ల సింగరేణి స్థలాలను ప్రభుత్వం పరిశీలించింది. ఈ నేపథ్యంలో సెక్రర్డ్ హార్ట్ స్కూల్ పక్కన ఉన్న స్థలంలో టీజీఎంఎస్ఐడీసీ ఆధ్వర్యంలో పనులు చేపట్టడానికి ముందుకు వచ్చింది. రామగుండంలో నర్సింగ్ కళాశాల ఏర్పాటు చేయడానికి నవంబర్ 22న ప్రభుత్వం జీఓ జారీ చేసింది. వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ కార్యదర్శి కళాశాల నిర్మాణం, సామగ్రి కొనుగోలుకు రూ.26కోట్లను మంజూరు చేసింది. సెక్రర్డ్ హార్ట్ స్కూల్ పక్కన ఉన్న స్థలంలో బీహెచ్ఈఎల్ కంపెనీకి సంబంధించిన గోడౌన్ కొనసాగుతుంది. గతంలో ఇక్కడ సీఎస్ఎఫ్ యూనిట్ ఉండేది. ఐదు ఎకరాల స్థలంలో తరగతి గదులను, హాస్టల్ భవన నిర్మించనున్నారు. ప్రస్తుతం నర్సింగ్ కళాశాల శారదానగర్‌లోని సింగరేణి భవనంలో కొనసాగుతుంది. వచ్చే విద్యా సంవత్సరం ఈ భవన నిర్మాణం పూర్తి చేసి తరగతులు ఇక్కడే ప్రారంభించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. 60సీట్లతో ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రారంభమైన నర్సింగ్ కళాశాల త్వరలోనే అన్ని హంగులతో అందుబాటులోకి రానున్నది.

ప్రతి ఆదివారం..అంబేడ్కర్ స్మరణ అభినందనీయం

- పోతారం పీఏసీఎస్ చైర్మన్ అయిల్నేని సాగర్‌రావు



అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు

జగిత్యాల, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): ప్రతిఆదివారం అంబేడ్కర్ స్మరణ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయం అని పోతారం పీఏసీఎస్ చైర్మన్ అయిల్నేని సాగర్‌రావు అన్నారు. పట్టణంలోని ప్రబుద్ధ ఫౌండేషన్ నిర్వాహకులు నల్లశ్యామ్ ఆధ్వర్యంలో ఆదివారం అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. బాబా సాహెబ్ అందరి వారని గమనించాలన్నారు. వారి ఆశయాలను,ఆదర్శ భావాలను భావి తరాలకు స్ఫూర్తి పొందేలా స్మరించుకోవడమే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమం నిర్వహిస్తున్న నిర్వాకులకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల బాధ్యులు నల్లశ్యామ్, నక్క విజయ్, బండ శంకర్, చిత్తారి ప్రభాకర్, కోరుకంటి రాము, రవి, గంగాధర్, మద్దెల నారాయణ, బొల్లె రాజన్న, అంజన్న, లక్కం ప్రసాద్, దుమాల గంగాధర్ తదితరులున్నారు

అండగా మేముంటాం..

- నిరుపేదలు, అనాథ పిల్లలకు ఆపన్న హస్తం
- సామాజిక సేవలో ముందుంటున్న యువకులు

ఇల్లంతకుంట, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి) : ఇల్లంతకుంట మండలంలోని నిరుపేదలు, అనాథ చిన్నారులకు ఆర్థిక సహాయంతోపాటు ఇతర సేవలు అందిస్తూ మానవత్వాన్ని చాటుకుంటున్నారు ఆ యువకులు. మండలంలోని నర్సక్క పేటకు చెందిన బెంద్రం తిరుపతిరెడ్డి పది సంవత్సరాలుగా బీటీఆర్ ఫౌండేషన్‌ను స్థాపించి నిరుపేద యువతుల వివాహ సమయంలో టేకు మంచాలు అందిస్తున్నాడు. గ్రామాల్లో జరిగే ఉత్సవాలకు, యువకులను క్రీడల్లో ప్రోత్సహించడానికి తనవంతు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నాడు. అలాగే గాలిపెల్లి గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు హరికృష్ణారెడ్డి పదో తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందిస్తున్నాడు. అలాగే పెద్దలింగాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ జితేందర్‌గౌడ్ అనాథ పిల్లలకు పండుగ సమయాల్లో కొత్త దుస్తులు కొనిస్తుంటున్నాడు. రోడ్డు ప్రమాదాల నివారణకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలను చైతన్యపరుస్తున్నాడు.



నిరుపేద యువతి వివాహానికి టేకు మంచాలు అందిస్తున్న తిరుపతిరెడ్డి



అనాథ పిల్లలకు ఆర్థిక సహాయం చేస్తున్న మాజీ సర్పంచ్ జితేందర్‌గౌడ్

500మంది వివాహాలకు చేయూత..

– బెంద్రం తిరుపతిరెడ్డి, నర్సక్కపేట



మండలంలోని నిరుపేద యువతుల వివాహాలు ఎక్కడ జరిగినా రూ.10వేల విలువైన టేకు మంచాలు అందిస్తాను. ఇప్పటివరకు 500మంది యువతుల వివాహాలకు చేయూతనందించా. ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం, మజ్జిగ కేంద్రాలు ఏర్పాటు చేశా.

ఆపదలో ఉన్నవారికి అండగా..

– అయ్యన్నగారి హరికృష్ణారెడ్డి, గాలిపెల్లి



ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం కనీస బాధ్యత. గాలిపెల్లి సర్పంచ్‌గా మానాన్న చేసిన సేవలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగుతున్నాను. గుంతలు పడిని రోడ్డును బాగుచేయ డం, ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ప్రోత్సహించ డం వల్ల భవిష్యత్తులో మరింత రాణించగలుగుతారు.

సహాయం చేయడంతో తృప్తి కలుగుతుంది..

– గొడిశెల జితేందర్‌గౌడ్, పెద్దలింగాపూర్



ఆపత్కాలంలో సహాయం చేయడంతో తృప్తి కలుగుతుంది. ప్రతి సంవత్సరం అనాథ పిల్లలకు పండుగపూట దుస్తులు కొనక్కోవడానికి సహాయం చేస్తాను. నిరుపేద కళాకారులు ఇబ్బంది పడుతుంటే వారికి అండగా నిలువడం జరుగుతుంది. నిరుపేదకు ఇల్లు కట్టివ్వడం ఎప్పటికి మర్చిపోలేను.

డంపింగ్ యార్డును తొలగించాలి



డంపింగ్ యార్డ్‌ను తొలగించాలని నిరసన తెలుపుతున్న కాలనీవాసులు

భగత్‌నగర్, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): నగరపాలకసంస్థ డంపింగ్ యార్డునుతొలగించాలని కోతిరాంపూర్‌లోని శ్రీవరసిద్ధి వినాయకకాలనీ వాసులు ఆదివారం నిరసన తెలిపారు. అనంతరం కాలనీనుంచి కోతిరాంపూర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డంప్ యార్డు తొలగింపు, సమస్యల పరిష్కారం కోసం పార్టీలకతీతంగా నిరసన తెలిపామన్నారు. కోతిరాంపూర్ ప్రజల భవిష్యత్ దృష్ట్యా డంపింగ్ యార్డును శాశ్వతంగా తొలగించాలన్నారు. కాలనీ అధ్యక్షుడు నాగిరెడ్డి గణేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు బొద్దుల జగదీష్, ప్రధాన కార్యదర్శి బండిపల్లి పర్శరాములు, రామన్న, ఇజ్జగిరి శ్రీనివాస్, గంటామోహన్‌రెడ్డి, హరిమోహన్, మాజీ కార్పొరేటర్ లెక్కల వేణు, తదితరులు పాల్గొన్నారు.

తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

రుద్రంగి, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని ఓఇంట్లోచోరీ జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రుద్రంగికి చెందిన ఎల్లాదేవా అనే మహిళ నాలుగు రోజుల క్రితం ఇంటికి తాళం వేసి ఊరికి వెళ్లింది. ఆదివారం సాయంత్రం ఇంటికి వచ్చేసరికి తాళం పగలగొట్టి ఉంది. ఇంట్లోఉన్న యాభైవేలువిలువచేసే బంగారం, ఐదువేల నగదును దొంగలు ఎత్తుకెళ్లారు. సమాచారంతెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి డాగ్‌స్క్వాడ్, క్లూస్ టీమ్‌తోచేరుకొని వేలిముద్రలు సేకరించారు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ సిరిసిల్ల అశోక్ తెలిపారు.

తాండ్ర్యాల గ్రామంలో చోరీ

కథలాపూర్, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తాండ్ర్యాలలో ఆదివారం తెల్లవారుజామున గ్రామశివారులోనిఎల్లమ్మ, దుర్గమ్మ ఆలయాల్లో గుర్తు తెలి యని వ్యక్తులు హుండీలను ధ్వంసంచేసి నగదు, బంగారం ఎత్తుకెళ్లారు. అక్కడే ఉన్న కిరాణాకొట్టు, హోటల్ తాళాలు పగులగొట్టి అందులో ఉన్న సిలిండర్‌తో పాటు వివిధ రకాల సరుకులను ఎత్తుకెళ్లారు. కాగా పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి విచారణ చేపట్టారు.

నాగంపేటలో దొంగల బీభత్సం

- పదిళ్లలో చోరీ



వివరాలు సేకరిస్తున్న పోలీసులు

గంభీరావుపేట, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): గంభీరావుపేట మండలం నాగంపేట గ్రామంలో శనివారం రాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు. తాళాలు వేసిన ఇళ్లను టార్గెట్‌చేస్తూ దొంగతనానికి పాల్పడ్డారు. పది ఇళ్లలో తాళాలు పగులగొట్టి దొంగలు చోరీకి పాల్పడ్డారు. గురుక లక్ష్మి ఇంట్లో ఒక ల్యాప్‌టాప్, తులం బంగారం చైన్, రూ.10వేల నగదు, కోల్తూరు అంజయ్య ఇంట్లో పావుతులం బంగారం మాటీలు, 18తులాల వెండి పట్టగొలుసులు, 8 వేల నగదు, చేప్యాల శేఖర్ ఇంట్లో తులం బంగారు బ్రాస్‌లెట్, అరతులం వెండి బ్రాస్‌లెట్, చేప్యాల రాజవ్వ ఇంట్లో 10వేల నగదు, చేప్యాల శంకర్ ఇంట్లో 20తులాల వెండి పట్టగొలుసులు, కోల్తూరిచందు ఇంట్లో పావుతులం బంగారం చైను, తులం బంగారు గుండ్లు, 30 తులాల వెండిపట్టగొలుసులు, మంగోలి రమేష్ 3 గ్రాముల బంగారం మాటీలు, 1500 నగదు ఎత్తుకెళ్లారు. మరో మూడిండ్లలో దొంగతనానికి యత్నించినా ఏమీదొరకలేదు. బాధితులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సీఐ శ్రీనివాస్‌గౌడ్, ఎస్‌ఐ ప్రేమానందం, డాగ్ స్క్వాడ్, క్లూస్ టీంతో పరిశీలించి ఆధారాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ ప్రేమానందం తెలిపారు.

తాటి చెట్టు పై నుంచి పడి గీత కార్మికుడికి గాయాలు

బీర్‌పూర్, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): బీర్‌పూర్ మండల కేంద్రానికి చెందిన పులి మురళిగౌడ్ అనే గీత కార్మికుడు ఆదివారం తాటి చెట్టుపై నుంచి పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన తోటి గీత కార్మికులు చికిత్స నిమిత్తం జగిత్యాల ఏరియా ఆసుపత్రికి తరలించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

హుజూరాబాద్, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి):హుజూరాబాద్ పట్టణంలో జరిగిన రోడ్డుప్రమాదంలో ఓ వ్యక్తి గాయాల పాలయ్యాడు. పట్టణంలోని హెచ్‌పీ పెట్రోల్ బంక్ సమీపంలో ఆదివారం రాత్రి ఎల్కతుర్తి బీఆర్‌ఎస్ రజతోత్సవసభకు వెళ్లి వస్తుండగా గోదావరిఖనికి చెందిన ఓదెలును కారు ఢీకొట్టింది. దీంతో ఓదెలుకు గాయాలుకావడంతో హుజూరాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకుల దుర్మరణం

- మృతుల్లో ఒకరు ఇంటర్ విద్యార్థి



మహేశ్‌బాబు(ఫైల్)



ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారు

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం పదిర గ్రామ శివారులోని కామారెడ్డి-సిరిసిల్ల ప్రదాన రహదారిపై ఆదివారం రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ సంఘటనలో ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా సంతనూతలపాడు మండలం మైనంపాడు గ్రామానికి చెందిన ఇంటర్‌విద్యార్థి తన్నీరుమహేశ్‌బాబు (16), సంటరుపాడు గ్రామానికి చెందిన దినసరి కూలీ కుంచెర్ల మధు(34) అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. ప్రమాదంలో ఇద్దరు మృతిచెందడంతో వలస కుటుంబాల్లో విషాదం నెలకొంది. పోలీసులు, కుటుంబసభ్యుల కథనం ప్రకారం, ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశంజిల్లా సంతనూతలపాడు మండలం మైనంపాడు గ్రామానికి చెందిన తన్నీరు కుమారి-శివ దంపతులు తమ ఇద్దరు కొడుకులు శ్రీనివాస్, మహేశ్‌బాబులతో కలిసి కొన్నేళ్లక్రితం ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి వలస వచ్చి భవన నిర్మాణ పనులు చేసేవారు. మూడేళ్ల క్రితం హైదరాబాద్‌కు వెళ్లి అక్కడేపనులు చేస్తూ జీవిస్తున్నారు. చిన్నకొడుకు మహేశ్ బాబు ఆంధ్రప్రదేశ్‌లోని పొదిలిలో సంక్షేమ వసతిగృహంలో ఉంటూ ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. ఇటీవల పరీక్షలు ముగియడంతో అతనికి పరిచయం ఉన్న మధుతో కలిసి పదిరోజుల కిందట ఎల్లారెడ్డిపేటలోని బంధువుల ఇంటికి వచ్చారు. ఇద్దరు కలిసి ద్విచక్రవాహనంపై సిరిసిల్లవైపువెళుతున్న క్రమంలో ఎదురుగా వచ్చిన కారు ఢీకొట్టింది. ఈ ఘటనలో రెండు వాహనాలు నుజ్జునుజ్జు కాగా, మృతదేహాలు చెల్లాచెదురుగా పడ్డాయి. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాలను సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని పోలీసులు వివరించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి



కృష్ణారెడ్డి(ఫైల్)

తిమ్మాపూర్, ఏప్రిల్ 27, (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని 8వ డివిజన్ అలుగునూర్‌కి చెందిన బొల్లాడి కృష్ణారెడ్డి(48) కరీంనగర్‌లోని చింతకుంట వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొని మృతిచెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, అలుగునూర్‌కి చెందిన బొల్లాడి కృష్ణారెడ్డి ఆదివారం తెలిసిన వారి ఇంట్లో ఒకరు మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించేందుకు తన ద్విచక్రవాహనంపై వెళ్లాడు. తిరిగి ఇంటికి వస్తున్న క్రమంలో చింతకుంట వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో బొల్లాడి కృష్ణారెడ్డి మృతిచెందాడు. మృతుడికి భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు.

వడదెబ్బతో ఇద్దరి మృతి



చొప్పదండిలో మృతిచెందిన గుర్తు తెలియని వ్యక్తి



లక్ష్మి(ఫైల్)

చొప్పదండి/ధర్మారం, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్, పెద్దపల్లి జిల్లాలో వడదెబ్బతో ఆదివారం ఇద్దరు మృతి చెందారు. కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణంలోని జ్యోతినగర్ వేబ్రిడ్జి వద్ద శనివారం గుర్తుతెలియని వ్యక్తి వడదెబ్బ తగిలి స్పృహతప్పి పడిపోయాడు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా వారు వచ్చి 108లో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం అతడు మరణించాడు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన చెక్కపల్లి లక్ష్మి (56) వడదెబ్బతో మృతి చెందింది. తీవ్రమైన ఎండలతో మూడు రోజల క్రితం లక్ష్మి ఇంటి వద్ద అస్వస్థతకు గురైంది. స్థానికంగా చికిత్స చేయించినా ఆరోగ్యం కుదుటపడలేదు. మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందింది.

హార్వెస్టర్ దగ్ధం

భీమారం, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): భీమారం మండల కేంద్రంలో వరి పంట కోస్తుండగా షార్ట్ సర్క్యూట్‌తో హార్వెస్టర్ దగ్ధమైంది. మన్నెగూడెం గ్రామానికి చెందిన గంగాధర్‌కు చెందిన హార్వెస్టర్ నిప్పంటుకుని కాలిపోయింది. స్థానిక రైతులు గమనించి మంటలను ఆర్పారు.



దగ్ధమవుతున్న హార్వెస్టర్

యువకుడి ఆత్మహత్య ఘటనపై డీఎస్పీ విచారణ

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డిపేట మండలం రాచర్లబొప్పాపూర్ గ్రామంలోని యువకుడు గడ్డి నరేందర్ (24) ఈనెల 21న మండల కేంద్రంలోని ఓ మహిళ ఇంటి సమీపంలో ఒంటిపై పెట్రోలు పోసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటనపై సిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి ఆదివారం రెండు గ్రామాల్లో విచారణ చేపట్టారు. రాచర్లబొప్పాపూర్‌లోని మృతుడి ఇంటికి చేరుకుని కుటుంబ సభ్యులను ఆత్మహత్యకు కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల కేంద్రంలోని ఘటన జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు. ఆయన వెంట ఎస్‌ఐ రమాకాంత్ ఉన్నారు.

మద్యానికి బానిసై వ్యక్తి మృతి

రాయికల్, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): రాయికల్ మండలం మైతాపూర్ రోడ్డులో ఆసిఫాబాద్ జిల్లా తిర్యాని మండలానికి చెందిన బొజ్జిరావు(45) అనేవ్యక్తి అతిగా మద్యం తాగి ఆదివారం మృతిచెందినట్లు రాయికల్ పోలీసులు తెలిపారు. రెండు నెలల క్రితం రాయికల్ వచ్చి కూలి పనిచేస్తున్న బొజ్జిరావు వచ్చిన డబ్బులతో మద్యం తాగేవాడని పోలీసులు తెలిపారు. ఆదివారం మైతాపూర్ రోడ్డులో బొజ్జిరావు మృతదేహం కనిపించగా శవాన్ని మార్చురీకి తరలించి విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలియజేశామని పోలీసులు పేర్కొన్నారు.

హమాలీల కొరతతో నిలిచిన ధాన్యం కొనుగోళ్లు



కోరుట్ల మార్కెట్ కమిటీలో నిలువ ఉన్న ధాన్యం

కోరుట్ల రూరల్, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి) : కోరుట్ల పట్టణంలోని మార్కెట్ కమిటీలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించినప్పటికీ హమాలీల కొరతతో నాలుగు రోజులుగా ధాన్యం కొనుగోళ్లు నిలిచిపోయాయి. కొద్ది రోజుల క్రితం సింగిల్‌విండో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని నాయకులు అధికారులతో అట్టహాసంగా ప్రారంభించారు. వాతవరణమార్పులతో రైతులు ఇబ్బందులు పడుతున్నప్పటికీ అధికారులు హమాలీలను ఏర్పాటు చేయకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. మార్కెట్‌లో అందుబాటులో ఉన్నకవర్లను వేసుకొని రైతులు ప్రతిరోజు కొనుగోలు కేంద్రం వద్ద నిరీక్షిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు హమాలీలను ఏర్పాటుచేసి కొనుగోళ్ల వేగవంతం చేయాలని రైతులు కోరుతున్నారు. ఈ విషయమై సింగిల్‌విండో అధికారిని వివరణకోరగా బీహార్‌రాష్ట్రానికి చెందిన హమాలీలను మాట్లాడి అడ్వాన్‌కూడా ఇచామని వారు ఇప్పటివరకు రాకపోవడంతోకొంత ఇబ్బందుతు తలెత్తుతున్నాయన్నారు. త్వరగా హమాలీలను ఏర్పాటు చేసి కొనుగోళ్ల పూర్తి చేసి రైతుల ఇబ్బందులు తొలగిస్తామని పేర్కొన్నారు.

షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

పెగడపల్లి, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): పెగడపల్లి మండలంలోని నార్సింహానిపేట గ్రామంలో శనివారం అర్ధరాత్రి విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైంది. గ్రామానికి చెందిన ఆరెల్లిదుర్గయ్య ఇంట్లో అర్ధరాత్రి విద్యుత్‌షార్ట్‌సర్క్యూట్‌తో ఒక్క సారిగా మంటలు అంటుకుని ఇంట్లోని ఫర్నిచర్, బట్టలు, నిత్యావసర సరుకులతో పాటు రూ.40 వేల నగదు దగ్ధం అయినట్లు బాధితుడు తెలిపాడు. ఘటనా స్థలాన్ని గిర్దావర్ శ్రీనివాస్ పరిశీలించారు. సుమారు లక్ష రూపాయలు మేరకు ఆస్తి నష్టం జరిగినట్లు తెలిపారు. జరిగిన నష్టాన్ని ప్రభుత్వానికి నివేదిస్తానని గిర్దావర్ శ్రీనివాస్ తెలిపారు. బాధిత కుటుంబానికి మండల కాంగ్రెస్ నాయకులు రూ.10 వేలు నగదు, 25కిలోల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్‌చైర్మన్ బుర్రరాములుగౌడ్, మాజీ చైర్మన్ ఒరుగల శ్రీనివాస్, నాయకులు నంది మల్లారెడ్డి, సత్తిరెడ్డి, విజయభాస్కర్, బండారి శ్రీని వాస్, అనీల్, కడారి తిరుపతి, చెట్ల కిషన్, రవినాయక్, నవీన్ తదితరులు ఉన్నారు.

ప్రైవేట్ వైద్యులు వర్సెస్ డీఎంహెచ్‌వో

- ఆసుపత్రి ఉద్యోగిపై దౌర్జన్యం చేసిన డీఎంహెచ్‌వోపై కేసు
- విధులకు ఆటంకం కలిగించారని డీఎంహెచ్‌వో ఫిర్యాదు
- వైద్యులు, కాంగ్రెస్ నాయకుడిపై కేసు

కోల్‌సిటీ, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ప్రైవేట్ ఆసుపత్రి వైద్యులకు, డీఎంహెచ్‌వోకు మధ్య వివాదం ముదిరింది. ఆసుపత్రుల్లో తనిఖీల పేర డీఎంహెచ్‌వో వేధిస్తుందని, భారీగా అపరాధ రుసుము విధిస్తుందని కొన్ని రోజులుగా ప్రైవేట్ ఆసుపత్రుల వైద్యులు ఆరోపిస్తున్నారు. గోదావరిఖనిలో కొన్ని రోజుల క్రితం ప్రైవేట్ ఆసుపత్రులపై డీఎంహెచ్‌వో ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించి జరిమానా విధించిన విషయంపై వైద్యులు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. శనివారం గోదావరిఖని లక్ష్మీనగర్‌లోని మమత ఆసుపత్రిలో అన్‌రిజిష్టర్డ్ స్కానింగ్ యంత్రాన్ని వినియోగిస్తున్నారని ఫిర్యాదు వచ్చిందని డీఎంహెచ్‌వో అన్నాప్రసన్న తనిఖీలు జరిపారు. ఈ సందర్భంగా ఆమె చిప్పకుర్తి ఆనంద్ అనే వ్యక్తి కాలర్ పట్టుకుని లాక్కువెళ్లింది. ఒక గది తాళం పగులగొట్టడం, సిబ్బందిపై దౌర్జన్యానికి పాల్పడడం వివాదానికి కారణమైంది. డీఎంహెచ్‌వో ఆసుపత్రిలో దౌర్జన్యానికి పాల్పడుతుందంటూ వైద్యులు ఆరోపించారు. ఐఎంఏ అధ్యక్షుడు క్యాస శ్రీనివాస్, మాజీ మేయర్ అనీల్ కుమార్, మరికొందరు డాక్టర్లు, మాజీ కార్పొరేటర్ మహంకాళి స్వామిలు ఆసుపత్రి వద్దకు వచ్చారు. ఈ సందర్భంగా వైద్యులకు, డీఎంహెచ్‌ఓకు సిబ్బందిపై దౌర్జన్యం చేసిన విషయమై వాగ్వాదం జరిగింది. అనంతరం స్కానింగ్ యంత్రాన్ని రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు. ఆనంద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు డీఎంహెచ్‌ఓపై 296/బీ, 352, 351బీఎన్ఎస్ క్రింద కేసు నమోదైంది. ఈ ఘటన తరువాత డీఎంహెచ్‌ఓ అన్నాప్రసన్న శనివారం గోదావరిఖని వన్‌టౌన్‌పోలీస్ స్టేషన్‌లో ఆసుపత్రి నిర్వాహకుడు నాగిరెడ్డి, మాజీ మేయర్ బంగి అనీల్ కుమార్, ఐఎంఏ అధ్యక్షుడు క్యాస శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ మహంకాళి స్వామితో పాటు మరో 20మంది తన విధులకు ఆటంకం కలిగించారని ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఈ నలుగురిపై బీఎన్ఎస్ 318/4, 132, 292, 351(2) రెడ్‌విత్ 3(5) బీఎన్ఎస్ కింద కేసు నమోదైంది. ఈ కౌంటర్ కేసులు ఇప్పుడు చర్చనీయాంశమయ్యాయి. వారం రోజుల క్రితం ఎన్‌టీపీసీలో జిల్లా వైద్యాధికారుల పేర కొందరు డబ్బులు వసూలు చేసిన ఘటనలు కూడా వివాదాన్ని రేపాయి. ప్రభుత్వ అధికారులు, వైద్యులు సమన్వయంతో పని చేసి ప్రజలకు సేవలు చేయాలి. ఈ వ్యవహారంలో ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని పరిస్థితిని చక్కదిద్దాల్సిన అవసరం ఉంది.

కగార్ హత్యాకాండలో ఆదివాసులే బాధితులు



మాట్లాడుతున్న పౌరహక్కుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శ్రీపతి రాజగోపాల్

పాలకుర్తి, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): ఛత్తీస్‌గఢ్‌లో కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న కగార్ హత్యకాండాలో ఆదివాసులు, గిరిజనులే హతమవుతున్నారని పౌరహక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు శ్రీపతిరాజగోపాల్ ఆరోపించారు. నరేంద్రమోదీ కొనసాగిస్తున్న ఆపరేషన్ కగార్ హత్యాకాండాలో 470మంది మరణిస్తే అందులో 300 మంది అమాయక ఆదివాసీలేనని, మిగిలిన 170 మంది మావోయిస్టులున్నారని తెలిపారు. జయ్యారం గ్రామానికిచెందిన చీమల నర్సయ్య అలియాస్ జోగన్న ప్రథమ వర్ధంతి సభను కుటుంబ సభ్యులు ఆదివారం నిర్వహించారు. ఈసభకు హాజరైన రాజగోపాల్ మాట్లాడుతూ విలువైన ఖనిజసంపదను కార్పొరేట్ కంపెనీలకు అంటగట్టడానికి కుదుర్చుకున్న ఒప్పందం అమలు చేయడానికి అక్కడి ఆదివాసీలను తరలించడానికి, వారికి మద్దతుగా ఉన్న మావోయిస్టులను లేకుండా చేయడానికి కేంద్ర ప్రభుత్వం కగార్ ఆపరేషన్ చేపట్టిందన్నారు. మావోయిస్టులు ఇటీవల తాము శాంతి చర్చలకు సిద్ధమని ప్రకటించినా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు.

సీనియర్ పాత్రికేయులు సీపెల్లి రాజేశం అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో చీమల నర్సయ్య కుటుంబ సభ్యులు నంది రాజవ్వ, నారాయణ, సునీత, లక్ష్మినర్సయ్య, ముడి మడుగుల మల్లయ్య, బాలసాని రాజయ్య, మాజీ ఎంపీపీ గంగాధరి రమేష్‌గౌడ్, పొన్నం రాజమల్లయ్య, గుమ్మడి కొమురయ్య, మర్యాది సుదర్శన్, ఎరుకల రాజయ్య, వినోద్, బాపు, భీమన్న పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇల్లు రాలేదని మహిళ నిరసన

● పంచాయతీ కార్యాలయం వద్ద కుటుంబ సభ్యులతో వంటావార్పు



ఇందిరమ్మ ఇల్లు రాలేదని సామానుతో గ్రామపంచాయతీ వద్ద నిరసన తెలుపుతున్న తాడవేణి భవాని కుటుంబం

సైదాపూర్, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇల్లు రాలేదని మండలంలోని ఎక్లాస్‌పూర్ గ్రామానికిచెందిన ఓ మహిళ గ్రామపంచాయతీ భవనం వద్ద కుటుంబంతో కలిసి నిరసన తెలిపింది. బాధితురాలి కథనం ప్రకారం.. ఎక్లాస్‌పూర్ గ్రామానికిచెందిన తాడవేణి భవాని నిరుపేద మహిళ. ఇందిరమ్మ ఇల్లు రాకపోవడంతో తన కుటుంబంతో మూటముల్లె సర్దుకొని సామానుతో ఆదివారం గ్రామపంచాయతీ ఎదుట నిరసన తెలిపింది. మంచం, సామాను గ్రామపంచాయతీ వద్ద వేసుకొని, అక్కడే వంట చేసుకున్నారు. తమది నిరుపేద కుటుంబమని, ఇల్లు లేక కిరాయికి ఉంటున్నామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో తన పేరు రాకపోవడంతో తనబాధను ఈ విధంగా వ్యక్తం చేశానని తెలిపింది. ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడానికి నాకు ఎందుకు అర్హత లేదో తెలపాలని డిమాండ్ చేసింది. విషయం తెలుసుకున్న ఇందిరమ్మ కమిటీ సభ్యులు వెంటనే ఎక్లాస్‌పూర్‌కు చేరుకొని ఇంకా ఇందిరమ్మ ఇళ్ల లిస్ట్ ఫైనల్ కాలేదని లిస్టులో మీపేరు వచ్చేలా చూస్తామని భవా నికి నచ్చజెప్పారు. ఇల్లు వచ్చేలా చూస్తామని కమిటీ సభ్యులు చెప్పడంతో భవాని తన కుటంబంతో సామాను సర్దుకొని వెళ్లి పోయింది.

గాంధీనగర్ మిర్చికి ఘాటెక్కువ

● సుమారు 400 ఎకరాల్లో సాగు
● పలు ప్రాంతాల నుంచి వచ్చి కొనుగోలు
● ఈయేడు తగ్గిన ధర ● నష్టపోతామంటున్నరైతులు



పెద్దపల్లిటౌన్, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): కారం లేనిది ఏ వంటకం రుచి ఉండదు. పెద్దపల్లి పట్టణంలోని చందపల్లి, గాంధీనగర్‌కు మిర్చికి మంచి డిమాండ్ ఉంటుంది. గుంటూరు కారానికి ధీటుగా ఇక్కడి మిర్చికి ఘాటు ఎక్కువగా ఉంటుంది. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చి మిర్చి కొనుగోలు చేస్తారు. పెద్దపల్లి మున్సిపాల్టీ పరిధిలోని చందపల్లి, గాంధీనగర్‌లో సుమారు 4 వందలకు పైగా ఎకరాల్లో యేటా మిర్చి పంట పండిస్తారు. ఇక్కడ వివిధ రకాల విత్తనాలు తీసుకువచ్చి మళ్ళలో మిరప నారు పెంచుతారు. కొందరు వారికి సరిపడా మిరప నారు వేసుకోగా మరికొందరు నర్సరీలు ఏర్పాటు చేసి రూపాయికి ఒక్క మిరప మొక్కను విక్రయిస్తుంటారు. ఎకరాకు 30 నుంచి 35 క్వింటాళ్ళ మిరప దిగుబడి వస్తోంది. ఎకరానికి సుమారుగా లక్షన్నర రూపాయల వరకు ఖర్చు వస్తుంది. కౌలు ఖర్చులు, పంట సాగు ఖర్చులు, కూలీలకు పోను 7, 8 నెలల పాటు శ్రమిస్తే సుమారు రెండు నుంచి రెండున్నర లక్షల రూపాయలు మిగులుతాయి. వచ్చిన దిగుబడిని రోడ్డు వెంట విక్రయిస్తుంటారు. అలాగే చిరు వ్యాపారులకు ఇవ్వడం వల్ల గ్రామాల్లో తిరిగి అమ్ముకుంటున్నారు. అయినప్పటికి మిగిలిపోతే వరంగల్, గుంటూర్ జిల్లాలకు ఎగుమతి చేస్తారు.

ఈ ఏడు గడ్డు పరిస్థితి

ఈ ఏడు మిర్చి రైతులకు గడ్డు పరిస్థితి ఏర్పడింది. గతేడాది సుమారు 25 వేలకు క్వింటాల్ వరకు ధర పలకగా ఈయేడు 11 వేల నుంచి 12 వేలకు మించడం లేదు. అనుకున్న స్థాయిలో ధర రాకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు నల్లి పురుగు వ్యాపించి పంట దెబ్బతిన్నది. పురుగు సోకకుండా జాగ్రత్తలు తీసుకున్న వారికి అంతంతా మాత్రంగా పంట చేతికి వచ్చింది. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో కూలీలు కూడా డిమాండ్ పెంచారు. గతేడాది మిర్చి ఏరితే అందులో నుంచి 2కిలోలు రైతు ఇచ్చేవారు. ఇప్పుడు ఆరు కేజీలు ఇస్తామన్నా కూలీలు రావడం లేదు.

ఎకరంన్నర సాగు చేశా..



- దొంతిరెడ్డి లక్ష్మీ

మాకున్న భూమిలో ఎకరంన్నర సాగు చేశాం. భార్యభర్తలం ఇద్దరం కష్ట పడితే 30 క్వింటాళ్ళ మిర్చి వచ్చింది. మొదటి విడుతలో మిర్చి నాణ్యత ఉన్నప్పటికి రెండో విడుతలో నాణ్యత లేదు. తక్కువ ధరకు అమ్ముకోవాల్సి వస్తోంది.

ఎండలకు పని చేయలేకపోతున్నాం



- గాదె వెంకటరమణమ్మ

ఎండలకు పని చేయలేకపోతున్నాం. కొద్ది సేపటికే అలసి పోతున్నాం. పనులకు వెళ్ళాలంటే భయపడుతున్నాం. మిర్చి ఏరిన దానిలో రైతులు 6 కేజీలు ఇస్తే అవి ఎండి మూడు కేజీలు అవుతయి.

అధికారుల నిర్లక్ష్యంతో పెండింగ్‌లో అధ్యాపకుల సమస్యలు

గణేశ్‌నగర్, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఉన్నా ప్రభుత్వంలోని కొందరు అధికారుల నిర్లక్ష్యంతో డిగ్రీ కళాశాలల అధ్యాపకుల సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని టీజీసీజీటీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కడారు సురేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఎస్‌ఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీకళాశాలలో తెలంగాణ ప్రభుత్వకళాశాలల గెజిటెడ్ అధ్యాపక సంఘం టీజీసీజీటీఏ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. అధ్యాపకుల సమస్యల పరిష్కారంలో టీజీసీజీటీఏ కృషి చేస్తునా కొందరు అధికారుల నిర్లక్ష్యంతో సమస్యలు పెండింగ్‌లో ఉంటున్నాయన్నారు. ఏడేళ్లగా సంఘం చేపడుతున్న అనేకా కార్యక్రమాలు, అధ్యాపకుల కృషి ఫలితంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో అడ్మిషన్లు ఘననీయంగా పెరిగాయన్నారు. ఇక ముందు కూడా కళాశాలల అభివృద్ధికి అధ్యాపకులు కృషి చేయాలని, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో అడ్మిషన్లు పెంచాలని పిలుపునిచ్చారు. అనంతరం సంఘం అధ్యక్షుడు డాక్టర్ ఎన్. గోపి మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి సంఘం పనితీరు, వివిధదశల్లో ఎదుర్కొంటున్న సవాళ్లను వివరించారు. అధ్యక్షుడు డాక్టర్ బెల్లియాదయ్య, సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జె.చిన్న, ఆర్థిక కార్యదర్శి ఎన్.రమేశ్ గౌడ్, మహిళా కార్యదర్శి డాక్టర్ పావణి, రాష్ట్ర కార్యవర్గసభ్యులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న టీజీసీజీటీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి

పేద ముస్లింలకు న్యాయం చేసేందుకే వక్ఫ్ చట్ట సవరణ

● సంస్కృతి పరిరక్షణే బీజేపీ ధ్యేయం ● ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి

జగిత్యాల అగ్రికల్చర్, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): పేదముస్లింలకు న్యాయం చేసేందుకే కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ చట్ట సవరణ చేసిందని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి అన్నారు. ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నాన్ని ప్రతిపక్షాలు మానుకోవాలని ఆయన హితవు పలికారు. జగిత్యాలపట్టణంలోని బీఎల్ గార్డెన్‌లో ఆదివారం జనజాగరణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా వక్ఫ్‌చట్టం-2025పై అవగాహనకార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి, రాష్ట్రనాయకురాలు మౌనిక సుంకర, కిసాన్ మోర్చా జాతీయనాయకులు గోలి మధుసూధన్ రెడ్డి హాజరై మాట్లాడారు. మనసంస్కృతి పరిరక్షణే బీజేపీ ధ్యేయమని అన్నారు. వక్ఫ్ చట్టం కాంగ్రెస్ పార్టీ నిర్వాకం అని, వందల ఏళ్లయినా వక్ఫ్‌ఆస్తి తమకే చెందేలా చట్టం రూపొందించారన్నారు. బాబా సాహెబ్ ఆలోచనలకు అనుగుణంగా బీజేపీ పనిచేస్తుందని, ఆయనకు భారతరత్న ఇచ్చి గౌరవించిందన్నారు. కానీ అడుగడుగునా కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్‌ను అవమానించిందని ఆరోపించారు. రాజ్యాంగాన్ని పట్టుకుని తిరిగే హక్కు రాహుల్‌గాంధీకి లేదన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు,ద్యులు నలువాల తిరుపతి, నరేంధర్‌రెడ్డి, కన్నం అంజయ్య, రాంబాబు, పడాల తిరుపతి, కేవీఎల్ఎన్ రెడ్డి, బీజేవైఎం రాష్ట్రనాయకులు దొనికెల నవీన్, ఓరుగంటి చంద్రశేఖర్, దివాకర్, సదాశివం, మమత, కవిత, పుష్పారెడ్డి, గణేష్‌తోపాటు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి

కొండగట్టులో భక్తుల రద్దీ


ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

మల్యాల, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): వారం తపు సెలవుదినంతోపాటు విద్యాసంస్థలకు సెలవులు రావడంతో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో కొండగట్టు అంజనేయస్వామి సన్నిధానం ఆదివారం కోలాహలంగా మారింది. భక్తులు అంజన్నతో పాటు రాముల వారిని, బేతాలుడిని దర్శించుకున్నారు. వేసవి ఎండలతో ఉదయం సమయంలో భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారిని దర్శించుకోగా ఆలయ అధికారులు భక్తులకు ఇబ్బందులు కలుగకుండా పర్యవేక్షించారు.

● అంజన్న సన్నిధిలో భద్రాచలం ఈవో

ఆదివారం భద్రాచలం రామాలయ ఈవో రమాదేవి కుటుంబసమేతంగా ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన ఈవో స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. ఆలయ పర్యవేక్షకులు హరిహరనాథ్, సునీల్, చంద్రశేఖర్ తదితరులు వారి వెంట ఉన్నారు.

జాతీయస్థాయి బాక్సింగ్ పోటీలకు శ్రీచైతన్య విద్యార్థి



విద్యార్థి రాంచరణ్‌రెడ్డిని అభినందింస్తున్న ముద్దసాని రమేష్ రెడ్డి

తిమ్మాపూర్, ఏప్రిల్ 27, (ఆంధ్రజ్యోతి): శ్రీచైతన్య డిఫెన్స్ అండ్ స్పోర్ట్స్ అకాడమికి చెందిన మానేటి రాంచరణ్ రెడ్డి జాతీయస్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికైనట్లు శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని రమేష్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రస్థాయిలోజరిగిన 68వఎస్‌జీఎఫ్ బాక్సింగ్‌విభాగంలో పాల్గొన్న రాంచరన్ రెడ్డి అత్యుత్తమ ప్రదర్శనద్వారా రాష్ట్రస్థాయిలో గోల్డ్‌మెడల్ సాధించి జాతీ యస్థాయికి ఎంపికయ్యాడని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థికి ఆయన నగదు పురస్కారం అందజేసి అభినందించారు.

రాష్ట్రస్థాయి టాలెంట్‌హంట్ హ్యాండ్‌బాల్ పోటీల చాంపియన్‌గా ఉమ్మడి జిల్లా


రాష్ట్రస్థాయి టాలెంట్‌హంట్ హ్యాండ్‌బాల్ పోటీల చాంపియన్‌గా నిలిచిన ఉమ్మడిజిల్లా జట్టు

కరీంనగర్ స్పోర్ట్స్, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి ఏజ్ టాలెంట్ హంట్ హ్యాండ్‌బాల్ బాలుర చాంపియన్‌షిప్‌ను కరీంనగర్ ఉమ్మడి జిల్లా జట్టు సొంతం చేసుకుంది. ఈ నెల 24 నుంచి 26వ తేదీ వరకు హన్మకొండలో తెలంగాణ హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో ఉమ్మడి జిల్లా జట్టు సత్తా చాటిందని ఉమ్మడి జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బసరవేని లక్ష్మణ్ తెలిపారు. ఈ సందర్భంగా జట్టును రాష్ట్ర హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్యామల పవన్ కుమార్, ఉమ్మడి జిల్లా హ్యాండ్‌బాల్ సంఘ అధ్యక్షులు వీర్ల వెంకటేశ్వర్‌రావు, కోచ్ వెంకటేశ్, సంఘం సంయుక్త కార్యదర్శి ప్రభాకర్ అభినందించారు.

అకాల వర్షం.. తడిసిన ధాన్యం

● అన్నదాతకు నష్టం


మెట్‌పల్లి ఏఎంసీ యార్డులో ధాన్యం కుప్పల మధ్య నిలిచిన వర్షపు నీటిని తొలగిస్తున్న రైతు


జూలపల్లి మండలం బాల్‌రాజ్‌పల్లి గ్రామశివారులో నేలవాలిన వరి పొలం

మెట్‌పల్లి రూరల్, ఏప్రిల్, 27 (ఆంధ్రజ్యోతి): మెట్‌పల్లి మండలంలోని పలు గ్రామాలతోపాటు పట్టణంలో శనివారం రాత్రి ఈదురు గాలులతో కూడిన వర్షంకురిసింది. దీంతో మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో విక్రయాలకు కోసం వరి కొనుగోలు కేంద్రాల్లో పోసిన ధాన్యం పూర్తిగా తడిసిపోయింది. పలుగ్రామాల్లో నువ్వు పంటతోపాటు ఇతరపంటలు దెబ్బతిని అన్నదాతకు నష్టంకలిగింది. పలు గ్రామాల్లో విద్యుత్‌సరఫరాలో అంతరాయం ఏర్పడింది. తూకం వేసిన ధాన్యం సంచులు కూడా తడిసిపోయాయి. నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించి ఆదుకోవాలని బీజేపీ మండలాధ్యక్షుడు కొమ్ముల రాజుపాల్‌రెడ్డి, జనతాపార్టీ కిసాన్‌మోర్చా మండలాధ్యక్షుడు మారు జనార్ధన్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.

కోరుట్ల రూరల్ : కోరుట్ల మండలంలోని పలు గ్రామాల్లో శనివారం రాత్రి ఈదురు గాలులతో వర్షం కురియడంతో మామిడి నేలరాలింది. కోరుట్ల మార్కెట్‌యార్డులో, కోరుట్లమండలం అయిలాపూర్‌లోని ధాన్యం కొనుగోలుకేంద్రంలో అకాలవర్షంతో ధాన్యం బస్తాలు తడిసిపోయాయి.

వెల్గటూర్: మండలంలో శనివారంరాత్రి ఈదురుగాలులకు మామిడికాయలు రాలడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. కొన్నిచోట్ల చెట్లు విరిగిపడడంతో విద్యుత్ సరఫరాకుఅంతరాయంఏర్పడింది. చెగ్యాంలో కొంతమేర వరిపంట నేలకొరిగింది.

గాలివానకు నేలవాలిన వరిపొలాలు

జూలపల్లి: మండలంలోనిఆయా గ్రామాల్లో శనివారం అర్ధరాత్రి స్వల్పంగా కురిసిన అకాలవర్షం భారీఈదురుగాలులకు కోతకందిన వరిపంటలు నేల వాలడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మరోవైపు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసిపోవడంతో ఆరబెట్టేందుకు రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు.

శృంగేరికి వేములవాడ బృందం


శృంగేరిలో ప్రభుత్వవిప్ ఆదిశ్రీనివాస్ బృందం

వేములవాడ కల్చరల్, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్, దేవాదాయశాఖ ప్రిన్సిపల్‌సెక్రెటరీ శైలజరామయ్యర్, కమిషనర్ శ్రీధర్ శృంగేరి తరలివెళ్లారు. రాజన్నఆలయ పునరుద్ధర ణలో భాగంగా మార్పులు, చేర్పులు, భీమేశ్వరఆలయంలో భక్తులకు తాత్కలిక దర్శనంపై శృంగేరిపీఠాధిపతుల సూచనలు తీసుకునేందుకు తరలివెళ్లారు. శృంగేరి తరలివెళ్లిన వారిలో ఎండోమెంట్ సలహాదారు గోవిందాహరి, ఆర్‌అండ్‌బీ సీఈ రాజేశ్వర్‌రెడ్డి ఆలయఈవో వినోద్‌రెడ్డి, ఆర్కిటెక్ట్ సూర్యనారాయణ మూర్తి, అర్చకుడు శరత్ తదితరులున్నారు.

ఆరో రోజుకు కాంట్రాక్ట్, పార్ట్‌టైం అసిస్టెంట్ ప్రొఫెసర్ల సమ్మె


ఒంటికాలిపై నిలబడి నిరసన వ్యక్తం చేస్తున్న కాంట్రాక్ట్, పార్ట్ టైం ప్రొఫెసర్లు

గణేశ్‌నగర్, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని 12యూనివర్సిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, పార్ట్‌టైం అధ్యాపకులను క్రమబద్ధీకరించాలని శాతవాహన యూనివర్సిటీలో కాంట్రాక్ట్, పార్ట్‌టైం అసిస్టెంట్ ప్రొఫెసర్లు చేస్తున్న సమ్మె ఆదివారానికి ఆరో రోజుకు చేరుకుంది. నిరవధిక సమ్మెలో భాగంగా అధ్యాపకులు ఒంటి కాలుపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. సమాజానికి విజ్ఞాన కేంద్రాలు యూనివర్సిటీలని, కాంట్రాక్ట్, పార్ట్‌టైం అసిస్టెంట్ ప్రొఫెసర్లను వెంటనే క్రమబద్ధీకరించాలని కోరారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, మేనిఫెస్టులో ఇచ్చినమాటను కాంగ్రెస్ నిలుపుకోవాలని గుర్తుచేశారు. సీఎం రేవంత్ రెడ్డి స్పందించాలని కోరారు.

కేంద్రమంత్రి అమిత్‌షా రాజీనామా చేయాలి

● ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్ పెరుమాళ్



తిమ్మాపూర్‌లో నిర్వహించిన పాదయాత్రలో పాల్గొన్న ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్ పెరుమాళ్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి

తిమ్మాపూర్, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): కశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాదుల ఘాతుక చర్యను అడ్డుకోవడంలో కేంద్రప్రభుత్వం విఫలమైందని, ఇందుకు బాధ్యత వహిస్తూ హోంశాఖ మంత్రి అమిత్‌షా వెంటనే రాజీనామా చేయాలని అఖిలభారత కాంగ్రెస్‌కమిటీ(ఏఐసీసీ) కార్యదర్శి విశ్వనాథన్ పెరుమళ్ డిమాండ్ చేశారు. ఆదివారం మండలకేంద్రంలో నిర్వహించిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్రలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉగ్రవాదులు ఇద్దరు విదేశీయులతో సహా 28మంది అమాయకులను పొట్టనబెట్టుకున్న సంఘటనకు ముమ్మాటికీ భద్రతా వైఫల్యమే కారణమని ఆరోపించారు. పార్లమెంటు సాక్షిగా అంబేద్కర్‌పై అమిత్‌షా చేసిన వ్యాఖ్యలను సమాజం క్షమించదని అన్నారు. మానకొండూర్ నియోజకవర్గం అద్భుతంగా ఉందన్నారు.

ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ బీజేపీవల్ల పొంచిఉన్న ముప్పు నుంచి రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు,నామిండ్ల శ్రీనివాస్, సుధగోని లక్ష్మి నారాయణ గౌడ్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

పేదలను ఆదుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం..

వైద్యపరంగా పేదలను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుందని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఆదివారం క్యాంప్ కార్యాలయంలో తిమ్మాపూర్‌మండలానికి చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆయన అందజేశారు. తిమ్మాపూర్ మండానికి 13వ విడతలో 48మందికి రూ.12,42,000 మంజూరైనట్లు తెలిపారు.

రాజ్యాంగాన్ని పరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉంది..

హుజూరాబాద్‌రూరల్: భారత రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఏఐసీసీ సెక్రెటరీ విశ్వనాథన్ అన్నారు. మండలంలోని జూపాక గ్రామంలో జై బాపు జై భీం జై సంవిదాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర ఆదివారం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని కాపాడుకుంటే భవిష్యత్తు తరాలు బాగుపడుతాయన్నారు. అనంతరం గ్రామస్థులతోకలిసి రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జీ వొడితెల ప్రణవ్, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్‌రెడ్డి, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు శ్రావన్‌నాయక్, తదితరులు ఉన్నారు.

పుస్తెల తాడు అపహరణ

యైటింక్లయిన్‌కాలనీ, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): ఇంటిఆవరణలో నిద్రిస్తున్న మహిళమెడలో నుంచి పుస్తెల తాడు చోరీకిగురైంది. స్థానికరాజీవ్‌నగర్‌తండాకు చెందిన ఇస్లావత్ బుల్లి కుటుంబసభ్యులు ఇంటి ఆరుబయట నిద్రపోయారు. ఆదివారం ఉదయం నిద్రలేచి చూసేసరికి మెడలో పుస్తెల తాడు కనిపించలేదు. ఇంటి పరిసరాల్లో వెతికినా దొరకకపోవడంతో గుర్తు తెలియని వ్యక్తులు చోరీచేసినట్టు భావించి పోలీసులకు ఫిర్యాదుచేశారు.ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

జాతీయస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్‌లో చెల్పూర్‌వాసి ప్రతిభ

హుజూరాబాద్ రూరల్, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చెల్పూర్ గ్రామానికి చెందిన వంతడుపుల రఘు ఇటీవల హిమాచల్‌ప్రదేశ్‌లోని ధర్మశాలలో జరిగిన జాతీయస్థాయి అథ్లెటిక్స్‌పోటీల్లో పాల్గొని అత్యుత్తమ ప్రతిభను కనబర్చాడు. ఈమేరకు ఆదివారం ఆయన స్నేహితులు సత్కారించారు. కార్యక్రమంలో సామల ప్రతాప్‌రెడ్డి, కోడిగూటి ప్రవీన్, గుడిపాటి జయపాల్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.


రఘును సన్మానిస్తున్న స్నేహితులు

బంగారం తాకట్టులో గోల్‌మాల్

(5వ పేజీ తరువాయి)

నమ్మిస్తున్నారు. వేలం పాటలకుపోతే ఆభరణాలు తక్కువ రేటుకు పోతాయని తాకట్టుదారులను భయపెట్టి రుణం పోగా ఎంతో కొంత అప్పజెప్పి వెళ్లగొడుతున్నారు. ఈ తరహా ఘటనలు వరుసగా చోటు చేసుకుంటున్నాయి.

గోదావరిఖనిలోని ఒక ప్రైవేట్ గోల్డ్‌లోన్ సంస్థలో మేనేజర్‌గా పనిచేస్తున్న ఒక వ్యక్తి ఇద్దరు ముగ్గురు అప్రైజర్లను ఏజెంట్లుగా పెట్టుకుని ఈ తరహా వ్యవహారంలో సిద్ధహస్తుడిగా ప్రచారం ఉంది. తాకట్టుదారులు బ్యాంకుకు వెళితే మీ ఆభరణాలు వేలం వేశాం, మీరే అదనంగా కట్టాల్సి వస్తుందని వారిని బెదిరిస్తున్న ఘటనలు కూడా చోటు చేసుకున్నాయి. ఇటీవల గోదావరిఖని పట్టణంలోని గోల్డ్‌లోన్ సంస్థలో దీర్ఘకాలంగా తాకట్టు పెట్టి రుణం చెల్లించని ఆభరణాలను వేలం పేర ఆ సంస్థలో పని చేసే ఒక ఉద్యోగి తక్కువ సొమ్ముతో దక్కించుకున్నారు. కర్ణాటకకు చెందిన పోలీసులు చోరీ కేసుల్లో నిందితుడిని సదరు సంస్థ వద్దకు తీసుకువచ్చారు. చోరీ సొత్తును సదరు సంస్థలో తాకట్టు పెట్టి నగదు తీసుకున్నట్టు నిందితుడు పేర్కొనడంతో పోలీసులు విచారణ జరుపగా ఆ సంస్థలో పని చేసే ఉద్యోగే దానిని దక్కించుకున్నట్టు తేలింది. దీంతో పోలీసులు అతన్ని కూడా అదుపులోకి తీసుకోగా రికవరీ సొమ్మును చెల్లించారు. ఈ ఘటన నగరంలో చర్చనీయాంశమైంది. మరికొందరు ప్రైవేట్ వడ్డీ వ్యాపారులు సైతం ఈ తరహా తాకట్టు ఆభరణాలను తిరిగి విడిపించుకునేందుకు ఒక్క రోజు గడువుతోనే 5 నుంచి 10శాతం వడ్డీ వసూలు చేస్తున్నారు. మొత్తంగా అవసరాల కోసం బంగారం తాకట్టుపెట్టిన సామాన్యులు మాత్రం ఈ గోల్‌మాల్ దందాలతో నిండా మునుగుతున్నారు.

ప్రధాని చిత్రపటానికి క్షీరాభిషేకం



చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

ఓదెల ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో ఆదివారం బీజేపీ నాయకులు ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఓదెలలో ఆయుర్వేద భవనాన్ని కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. అలాగే భవన నిర్మాణానికి కేంద్రం నుంచి రూ.30 లక్షలు మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ నాయకులు సంబురాలను నిర్వహించారు. ప్రస్తుతం జెండా చౌరస్తాలో ఉన్న పాత ఆయుర్వేద ఆస్పత్రి భవనం తొలగించి నూతన భవనాన్ని నిర్మించనున్నారు. నాయకులు తీర్థాల కుమార్, మేరుగు సారంగం, ఎంబాడీ కుమార్, వైద్యుడు ఎంబాడీ మల్లేశం, నాగపురి రామచంద్రం, శాతాళ్ల కుమార్, రామినేని రాజు, వంగరి చందు, సత్యనారాయణ, మహేందర్ పాల్గొన్నారు.

ఈనెల 30న జాబ్ మేళా

జూలపల్లి, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి) మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఈనెల 30న ఎంఎస్ఎన్ ల్యాబొరేటరీస్ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ విశ్వప్రసాద్ తెలిపారు. మేళాకు ఇంటర్ ఎంపీసీ, బైపీసీ పూర్తి చేసుకున్న 20 ఏండ్ల లోపు వారు మాత్రమే అర్హులని పేర్కొన్నారు. ఇందులో ఎంపికైన వారికి 15వేల వేతనంతో పాటు ఉచిత వసతి, భోజన సౌకర్యం ఉంటుందని అలాగే ఉద్యోగం చేస్తూనే డిగ్రీ చేసుకునే అవకాశం కంపెనీ కల్పిస్తుందని తెలిపారు. విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఉదయం 9.30 గంటలకు నిర్వహించే ఉద్యోగమేళాను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

మంచినీటి సౌకర్యం కల్పించాలి

కోల్‌సిటీటౌన్, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని డివిజన్లలో ప్రజలు తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే అధికారులు తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని టీఆర్ఎస్‌డి పార్టీ యూత్ రాష్ట్ర జనరల్ ఈదునూరి నర్సింగ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గోదావరి తలాపునే ఉన్నా మంచినీటి సరఫరాను దాదాపు గంట నుంచి రెండు గంటల వరకు అందించాల్సిన అధికారులు 15 నిమిషాలు మాత్రమే ఇస్తున్నారని పేర్కొన్నారు. కార్పొరేషన్ పరిధిలోని ప్రతి డివిజన్‌లో తాగునీటి ఎద్దడిని నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

నేటి నుంచి వేసవి ఉచిత శిక్షణ

జూలపల్లి, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో సోమవారం నుంచి నెల రోజుల పాటు విద్యార్థులకు వేసవి ఉచిత శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు న్యూలియో ఫౌండేషన్ అధ్యక్షుడు ఎండి తాహెర్‌పాష తెలిపారు. వేదిక్ మ్యాథమెటిక్స్, స్పోకెన్ ఇంగ్లీష్ మెరిటేషన్, యోగా మెమరి ట్రైనింగ్, మైండ్‌గేమ్స్, పజిల్స్‌పై మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఉంటుందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మేడే స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వంపై పోరాటం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న చిలుక శంకర్

జ్యోతినగర్, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): మేడే స్ఫూరితో కేంద్ర ప్రభుత్వంపై పోరాటం చేస్తామని ఐఎఫ్‌టియు జిల్లా ఉపాధ్యక్షుడు, జిల్లా కాంట్రాక్టు కార్మికుల సంఘం ప్రధాన కార్యదర్శి శంకర్ స్పష్టం చేశారు. ఆదివారం ఎన్టీపీసీలోని యూనియన్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నదని, ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న చట్టాలను మారుస్తోందన్నారు. కార్మిక చట్టాలను సవరిస్తూ 4 లేబర్ కోడ్లను తీసుకు వస్తున్నదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిపాదించిన కార్మికుల కనీస వేతనాల సవరణ జీవోలను అమలు చేయడం లేదన్నారు. అసంఘటిత రంగ కార్మికులకు కనీస వేతనం నెలకు 26 వేలు అమలు చేయడం లేదన్నారు. మే 20న దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సమ్మెకు ఐఎఫ్‌టియు ప్రధాన భూమిక పోషిస్తున్నదని, సమ్మె విజయవంతానికి యూనియన్ కృషి చేస్తుందన్నారు. మేడే సందర్భంగా ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో ర్యాలీ ఎర్ర జెండాల ఆవిష్కరణ, సదస్సులు నిర్వహిస్తామని శంకర్ తెలిపారు. బుచ్చన్న, రాయమల్లు, పాల్గొన్నారు.

పార్కుల్లో కనీస సౌకర్యాలు కల్పించండి

కళ్యాణ్‌నగర్, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): గోదావరిఖని ఫైవింక్లయిన్‌లో ఏర్పాటు చేసిన అంబేద్కర్ పార్కులో వాకర్లకు కనీస సౌకర్యాలు కల్పించాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ ఉపాధ్యక్షుడు రేణికుంట్ల నరేందర్ సింగరేణి యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం పార్కులో వాకర్స్‌తో కలిసి ఆయన మాట్లాడుతూ పార్కులో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని, ఓపెన్ జిమ్ సౌకర్యం కల్పించాలని, పార్కు వద్ద పోలీస్ పెట్రోలింగ్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. రాజు, రవి, మహేష్, శ్రీనివాస్, మల్లేష్, సుధాకర్, కొమురయ్య పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా మేడేను నిర్వహించండి

ముత్తారం, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): దేశంలో కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా మేడే ను నిర్వహించాలని సీపీఐ జిల్లా పూర్వ కార్యదర్శి గౌతం గోవర్ధన్ కార్మికులను కోరారు. ఆదివారం కాసర్లగడ్డలో హమాలీ కార్మికుల సమావేశంలో మాట్లాడారు. కార్మికవర్గం పోరాడి సాధించుకున్న చట్టాలను, హక్కులను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కాలరాస్తోందన్నారు. జి.విజయ్ కుమార్ బాపు రెడ్డి, రాజయ్య, సమ్మయ్య, భీమయ్య, ఓదెలు, పాల్గొన్నారు.

బీఆర్ఎస్ సభకు తరలిన నాయకులు

మంథని, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు మంథని నియోజకవర్గం నుంచి మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పుట్ట మధు ఆధ్వర్యంలో భారీ ఎత్తున బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఆదివారం తరలివెళ్లారు. జూనియర్ కళాశాల ఎదుట ఉన్న పార్టీ జెండాను పుట్ట మధు ఆవిష్కరించారు. అంబేద్కర్ చౌరస్తాలో బహిరంగ సభకు వెళ్ళే బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో మంథని నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధికి నోచుకుందన్నారు. ఒకే కుటుంబ పాలనతో మంథని నియోజకవర్గ ప్రజలకు న్యాయం జరగడం లేదన్నారు. మంథని నియోజకవర్గ నుంచి ఐదు వేల మందిని వాహనాల్లో తరలించామన్నారు. ఏగోళపు శంకర్‌గౌడ్, మాచీడి రాజుగౌడ్, తగరం శంకర్‌లాల్, మాదాడి శ్రీనివాస్‌రెడ్డి, గొబ్బూరి వంశీ, కనవేన శ్రీనివాస్ పాల్గొన్నారు.

మంథనిరూరల్: మండలంలోని వివిధ గ్రామాల నుంచి బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ శ్రేణులు తరలివెళ్లారు. ఉదయం గ్రామాల్లో గులాబీ జెండాను ఎగురవేసిన అనంతరం వాహనాల్లో సభకు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఎలిగేడు, (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు గ్రామాల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు వరంగల్‌కు తరలివెళ్లారు. బీఆర్ఎస్ రజతోత్సవాల్లో భాగంగా వరంగల్‌లో ఏర్పాటుచేసిన బహిరంగ సభకు ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు జెండాలు ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటుచేసిన వాహనాల్లో వెళ్లారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రాంరెడ్డి, మాజీ ఎంపీపీ తానిపర్తి స్రవంతిమోహన్‌రావులు జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. ఆర్‌కె.రాజా, బద్దం తిరుపతిరెడ్డి, బాసంపల్లి రాజేష్, పోచయ్య ఉన్నారు.

కాల్వశ్రీరాంపూర్, (ఆంధ్రజ్యోతి): ఆయా గ్రామాల నుంచి బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభకు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. మాజీ ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్ జెండా ఊపి వాహనాలు ప్రారంభించారు. సింగిల్‌విండో చైర్మన్ గజవెల్లి పురుషోత్తం, మాజీ జడ్పీటీసీ తిరుపతిరెడ్డి, నాయకులు పుప్పాల నాగార్జున రావు, నిదానపురం దేవయ్య, సారంగపాణి, మాదాసు చంద్రు, కొట్టె రవీందర్, తరలివెళ్లారు.



ధర్మారంలో సభకు వెళుతున్న బీఆర్ఎస్ నాయకులు

ఓదెల (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ సభకు మండలం నుంచి కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. గ్రామంలో బీఆర్ఎస్ జెండాలను ఆవిష్కరించి వాహనాల్లో తరలివెళ్లారు. మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి మండలాల నుంచి కార్యకర్తలను తరలించేందుకు ఏర్పాట్లు చేశారు.



ఎలిగేడు, కాల్వశ్రీరాంపూర్ నుంచి వరంగల్ వెళుతున్న బీఆర్ఎస్ నాయకులు

ముత్తారం, (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో బీఆర్ఎస్ జెండాను మండల అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా 25 సంవత్సరాల పార్టీ చేసిన పథకాలను పోరాటాలను ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను గుర్తు చేసుకున్నారు. బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జూలపల్లి, (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ఆయా గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో తరలివెళ్లారు. ఆయా గ్రామాల్లో జెండాలను ఎగురవేసి స్వీట్లు పంచుకుని సంబురాలు జరుపుకున్నారు. నాయకులు, కార్యకర్తలు సభకు తరలివెళ్లారు.

యైటింక్లయిన్‌కాలనీ, (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు ఆదివారం ఆర్జీ-2 ఏరియా టీబీజీకేఎస్ శ్రేణులు తరలివెళ్ళాయి. స్థానిక యూనియన్ కార్యాలయం నుంచి కాలనీ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. 25 ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా హన్మకొండ జిల్లా ఎల్కతుర్తిలో సభ ఏర్పాటు చేసినట్టు నాయకులు పేర్కొన్నారు. ఆర్జీ-2 ఏరియా వైస్ ప్రెసిడెంట్ అయిలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సభకు వెళ్ళిన వారిలో ప్రభాకర్‌రెడ్డి, చంద్రయ్య, అనిల్‌రెడ్డి, కూర తిరుపతి, రవితేజ, వెంకటేష్ పాల్గొన్నారు.

రామగిరి, (ఆంధ్రజ్యోతి): వరంగల్ జిల్లాలో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు శంకేషిరవీందర్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు తరలివెళ్ళారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు తెలంగాణ సెంటర్‌లో కేక్‌ను కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

ధర్మారం (ఆంధ్రజ్యోతి): ఎల్కతుర్తిలో జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ సభకు మండల నుంచి పెద్దఎత్తున నాయకులు తరలి వెళ్లారు. ప్రతీ గ్రామం నుండి ఒక్కో బస్సు చొప్పున 26 బస్సుల్లో సభకు తరలి వెళ్లారు. స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ జెండాను పార్టీ అధ్యక్షుడు రాచూరి శ్రీధర్ ఎగురవేశారు. పాక్స్ చైర్మెన్ ముత్యాల బలరాంరెడ్డి, కూరపాటి శ్రీనివాస్, పూస్కూరి రామారావు, కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, కాంపెల్లి చంద్రశేఖర్, తుమ్మల రాంబాబు, ఆవుల శ్రీనివాస్, ఆవుల వేణు, పాల్గొన్నారు.

కశ్మీర్ ఘటనను నిరసిస్తూ బంద్



మానవహారం నిర్మిస్తున్న హిందూ సంఘాలు, కాంగ్రెస్ నాయకులు

కళ్యాణ్‌నగర్, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): జమ్ము కశ్మీర్‌లో ఉగ్రవాద మారణకాండను నిరసిస్తూ హిందూ సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం గోదావరిఖనిలో బంద్ జరిగింది. వర్తక, వ్యాపార వర్గాలు బంద్‌కు స్వచ్ఛందంగా మద్దతు ప్రకటించాయి. విశ్వహిందు పరిషత్, బజరంగ్‌దళ్, కాంగ్రెస్ నాయకులు వ్యాపార కేంద్రాల్లో తిరుగుతూ బంద్‌కు సహకరించాలని కోరారు. అనంతరం చౌరస్తాలో మానవహారం నిర్మించారు. వీహెచ్‌పీ జిల్లా కార్యదర్శి అయోధ్య రవీందర్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బొంతల రాజేష్, కాంగ్రెస్ నాయకుడు దీటి బాలరాజు మాట్లాడారు. హింసకు పాల్పడిన ఉగ్రవాదులను ఏరివేయాలని, పాకిస్థాన్‌కు బుద్ధి చెప్పేందుకు కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకున్నా భారత ప్రజానీకం, పార్టీలు అండగా ఉంటాయన్నారు. సంపత్ యాదవ్, మేడగోని రవీందర్, శ్రీనివాస్, మునగాల సంపత్, లింగన్న, జలేందర్, రాజేష్, గట్ల రమేష్, ఉల్లంగుల రమేష్, శ్రీనివాస్‌గౌడ్, మొహిద్ సన్ని, లక్ష్మీనర్సయ్య, అందె రాజ్‌కుమార్, పంగ రవి, పాల్గొన్నారు.

జూలపల్లి, (ఆంధ్రజ్యోతి): పహల్గామ్ ఉగ్రవాదుల ఘటనను అందరూ ఖండించాలని పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు మెరుగు రమేష్ అన్నారు. మండలకేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పహల్గామ్ ఘటనను వ్యతిరేకిస్తూ చేనేత, మగ్గం, పవర్‌లూమ్ కార్మికులు పద్మశాలి కుల సంఘం నాయకులు కులవృత్తులకు బంద్ పాటించారు. ఉగ్రవాదుల దాడిలో మృతిచెందిన వారి ఆత్మ శాంతిచేకూరాలని మౌనం పాటించారు. నాయకులు అందె రాజయ్య, సిరిపురం సత్యం, ఉప్పుల తిరుపతి, బైరి భూమయ్య, కోడూరి రాజేశ్వర్, దీకొండ అంజనేయులు, మెరుగు సుకయ్య, పాల్గొన్నారు.

కోల్‌సిటీటౌన్, (ఆంధ్రజ్యోతి): జమ్ముకాశ్మీర్ పహల్గామ్‌లో ఉగ్రవాదుల కాల్పుల్లో మరణించిన మృతులకు ఆదివారం గోదావరిఖనిలోని సింగరేణి ఉన్నత పాఠశాల సెక్టార్-2లో ఉపాధ్యాయులు ఘన నివాళులర్పించారు. ఆర్‌జీ-1 ఏరియా పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పర్యాటకుల కుటుంబాలకు సానుభూతిని తెలియజేస్తూ ఉపాధ్యాయులు కొవ్వొత్తులు వెలిగించి సంతాపం తెలిపారు. పీవో దేవాచారి, సంక్షేమాధికారి ఫిరోజ్‌ఖాన్, పాఠశాల ఇంచార్జీ ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణలత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రేపు పెద్దపల్లి బంద్



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

పెద్దపల్లిటౌన్, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి) పహల్గామ్‌లో యాత్రికులపై ఉగ్రవాదుల దాడి చేసి 26 మందిని చంపిన ఘటనను ను నిరసిస్తూ పెద్దపల్లి ఛాంబర్ ఆఫ్ కామర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం బంద్ పిలుపునిచ్చారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కమల్ కిషోర్ శారడ, సయ్యద్ మస్రత్, కోశాధికారి కొమురవెల్లి జయప్రకాష్ మాట్లాడారు. ఉగ్రవాదుల చర్యలను నిరసిస్తూ మంగళవారం పట్టణంలోని వ్యాపారస్తులు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొనాలని కోరారు. లారీ అసోసియేషన్, ఆటో యూనియన్, కూరగాయల మార్కెట్, ఆటోలు, వ్యాన్ అసోసియేషన్, ఇతర ఇండస్ట్రీ సంస్థలు మద్దతు ప్రకటించారని తెలిపారు. మాడూరి వినోద్ కుమార్, దేవరకొండ రాజు, వనపర్తి శ్రీనివాస్, కొత్తపల్లి సత్యనారాయణ, తాహెర్ ఖాన్, లక్ష్మీనారాయణ, అఖిల్, ఖరీం, యూసుఫ్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం

సుల్తానాబాద్, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): సుల్తానాబాద్ పట్టణానికి చెందిన బత్తిని మహేష్ ఇటీవల క్యాన్సర్ బారిన పడి మరణించాడు. అతనికి భార్యతో పాటు ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. విషయం తెలుసుకున్న 1985 - 86 సంవత్సరం పదో తరగతి బ్యాచ్‌కు చెందిన మిత్రులు రూ.25 వేలు జమచేసి ఆదివారం మృతుడి భార్య పిల్లలకు అందజేశారు. ఎస్ఐ నారాయణ బాబు, మంద శ్రీనివాస్ గౌడ్, కొమురవెల్లి భాస్కర్, పల్లా శ్రీనివాస్, ఎండీ అలీమహ్మద్, ఏకశిల శ్రీనివాస్, ఒల్లాల రాజు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

కళ్యాణ్‌నగర్, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ రామగుండం ఇన్‌చార్జి కందుల సంధ్యారాణి అన్నారు. మన్ కీ బాత్‌లో భాగంగా ఆదివారం లక్ష్మీనగర్ మండల బూత్ పరిధిలో దండు పవన్‌సాయి నివాసంలో నిర్వహించిన మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు. ఆమె మాట్లాడుతూ దేశాభివృద్ధి కోసం మోదీ చేస్తున్న కృషి ప్రతి భారతీయునికి గర్వకారణమన్నారు. కోడూరి రమేష్, భాస్కర్, రాకేష్, లక్ష్మి, కరుణాకర్, పవన్, మహేష్ పాల్గొన్నారు.

డిస్పెనరీని సందర్శించిన చీఫ్ మెడికల్ ఆఫీసర్



డిస్పెన్సరీని తనిఖీ చేస్తున్న డా. కిరణ్‌రాజ్

యైటింక్లయిన్‌కాలనీ, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా. కిరణ్‌రాజ్ ఆదివారం సెక్టార్-3 డిస్పెన్సరీని సందర్శించారు. చీఫ్ మెడికల్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటిసారి డిస్పెన్సరీకి వచ్చిన ఆయన అక్కడి సదుపాయాలను, మందులను, వైద్య పరికరాల వివరాలను తెలుసుకున్నారు. ఉద్యోగులు, వారి కుటుంబీకులకు మెరుగైన వైద్యం అందిచేలా శ్రద్ధతో పనిచేయాలని సిబ్బందికి సూచించారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని అవసరమైన మందులను అందుబాటులో ఉండేలా చూడాలని, వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఉద్యోగులకు అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందికి సూచించారు. డిస్పెన్సరీ సూపరెండెంట్ డా. మహిపాల్ డిస్పెన్సరీలో అందిస్తున్న వైద్య సేవలను, ఇతర వివరాలను చీఫ్ మెడికల్ ఆఫీసర్‌కు వివరించారు.

సింగరేణిలో మాదిగలకు రిజర్వేషన్ అమలు చేయాలి

యైటింక్లయిన్‌కాలనీ, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): సింగరేణిలో జీఓ 33 ప్రకారం మాదిగ సామాజిక వర్గానికి 9శాతం రిజర్వేషన్ అమలు అయ్యే విధంగా చూడాలని మాదిగ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ బృందం సీఎండీ బలరాంకు విజ్ఞప్తి చేసింది. ఆదివారం హైద్రాబాద్‌లో సీఎండీనికి కలిసిన అసోసియేషన్ సభ్యులు వినతిపత్రాన్ని అందజేశారు. ఎస్సీ వర్గీకరణకు అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ధర్మాసనం వర్గీకరణ అమలుకు రాష్ట్రాలకు విస్తృత అధికారాలను బదలాయించడంతో రాష్ట్ర క్యాబినెట్ వర్గీకరణకు ఆమోదం తెలిపిందన్నారు. సింగరేణిలో 9 శాతం రిజర్వేషన్ అమలుకు లైజనింగ్ ఆఫీసర్‌లను నియమించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అసోసియేషన్ 365/22 కు తగిన గుర్తింపు ఇవ్వాలని కోరారు. సీఎండీని కలిసిన వారిలో అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ సొప్పదండి దుర్గాప్రసాద్, అధ్యక్షుడు బొంకూరి మోహన్ సభ్యులు అడ్కాపురం చంద్రమౌళి, బానేష్ ఉన్నారు.

మేడే పోస్టర్లను విడుదల చేసిన ఏఐటీయూసీ నాయకులు

గోదావరిఖని, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం గోదావరిఖని భాస్కర్‌రావు భవన్‌లో ఏఐటీయూసీ ఆర్‌జీ-1 బ్రాంచి ఆధ్వర్యంలో మేడే వాల్ పోస్టర్స్‌ను నాయకులు విడుదల చేశారు. బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం మాట్లాడుతూ మేడే వేడుకలను సింగరేణి ఆర్‌జీ-1 ఏరియాలోని గనులు, డిపార్ట్‌మెంట్స్, ఓసీపీలలో కార్మిక వర్గం ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి సింగరేణికి రావాల్సిన రూ.40వేల కోట్ల బకాయిలు చెల్లించాలని, కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని మేడే స్ఫూర్తితో పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. దేశ వ్యాప్తంగా మే 20న జరిగే సమ్మెను విజయవంతం చేయాలని, కార్మికులకు గుర్తింపు సంఘం ఏఐటీయూసీ ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. మాదన మహేష్, రంగు శ్రీను, సిద్దమల్ల రాజు, ఎం చక్రపాణి, చెప్యాల భాస్కర్, మానాల శ్రీనివాస్, పొన్నాల వెంకటయ్య, మల్లేష్, పాల్గొన్నారు.

సింగరేణి సమాచారం

సోషల్‌మీడియా ఇన్‌చార్జిగా మారుతి

రామగిరి, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): సింగరేణి సంస్థ ఆర్జీ-3,ఏపీఏ డివిజన్‌లలో ఐఎన్‌టీయుసీ సోషల్ మీడియా ఇన్‌చార్జిగా మేకల మారుతి నియామకమయ్యారు. ఈమేరకు ఆర్జీ-3 ఉపాధ్యక్షుడు కొటరవీందర్‌రెడ్డి ఆదివారం ఐఎన్‌టీయుసీ కార్యాలయంలో ఉత్తర్వులను అందజేశారు.

బొగ్గు గనిపై అంబులెన్స్, మెడికల్ సిబ్బంది ఉండాలి

గోదావరిఖని, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): సింగరేణి కార్మికుల ఆరోగ్యం దృష్ట్యా ప్రతీ బొగ్గు గని పైన అంబులెన్స్, మెడికల్ సిబ్బందిని నియమించాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బీఎంఎస్) అధ్యక్షులు యాదగిరి సత్తయ్య డిమాండ్ చేశారు. ఆదివారం యూనియన్ కేంద్ర కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. పలువురు కార్మికులు బీఎంఎస్‌లో చేరగా కండువాలతో ఆహ్వానం పలికారు. సత్తయ్య మాట్లాడుతూ సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి బీఎంఎస్ కృషి చేస్తుందని, గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమయ్యాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి రావలసిన విద్యుత్, బొగ్గు బకాయిలు, సంస్థకు చెల్లించడంలో ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదని, సంస్థకు రావలసిన బకాయిలు చెల్లించేలా ఆందోళన కార్యక్రమాలకు సిద్ధం కావాలన్నారు. ఏరియా జాయింట్ సెక్రెటరీ సంగాని సాంబయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నాయకులు మాదాసి రవీందర్, గంగిశెట్టి నరసింహులు, ఎల్లావుల కోటయ్య, చెన్న సతీష్, పెంచాల వెంకటస్వామి, దాట్ల లక్ష్మయ్య, పల్లె శ్రీనివాస్, పోతరాజు భాస్కర్, పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనాలు



ఖనిలో గీతాంజలి హైస్కూల్‌లో పూర్వవిద్యార్థుల సమ్మేళనం

ఓదెల ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో 2000-2001లో పదో తరగతి చదువుకున్న 60 మంది పూర్వ విద్యార్థులు ఆదివారం సమ్మేళనం నిర్వహించారు. నాటి స్నేహాలు, చిలిపి చేష్టలు, ఆటలు, పాటల జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఉపాధ్యాయులు నర్సింగారావు, నతానియల్, మంద సమ్మయ్య, ఉమాదేవిలను విద్యార్థులు ఘనంగా సన్మానించారు. విద్యార్థులకు మెమొంటోలను అందజేశారు.

కోల్‌సిటీటౌన్, (ఆంధ్రజ్యోతి): గోదావరిఖని గాంధీనగర్‌లోని గీతాంజలి హైస్కూల్ 2004-05 విద్యాసంవత్సరానికి చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం పాఠశాల ఆవరణలో నిర్వహించారు. రెండు దశాబ్ధాల క్రితం ఒకే చోట చదివి ఉన్నత విద్యనభ్యసించేందుకు వెళ్ళి ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా హాజరై నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. చదువు చెప్పిన ఉపాధ్యాయులను సన్మానించారు. కరస్పాండెంట్ కంది రవీందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

కమాన్‌పూర్, (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2007-2008లో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం నిర్వహించారు. తరగతి గదిలో ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం పిల్లిపల్లెలోని కేఎన్ ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఉపాధ్యాయులను సన్మానించారు. ఉపాధ్యాయుడు పద్మనాభంతో పాటు తోటి మిత్రుడు పెండ్యాల శ్రీనివాస్ మృతిచెందగా మౌనం పాటించారు.

సుల్తానాబాద్, (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో 1999-2000 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు సమ్మేళనం నిర్వహించారు. నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆత్మీయంగా గడిపారు. నాటి ఉపాధ్యాయులు జయంత్, రాజయ్య, శ్రీనివాస్, తిరుపతి రెడ్డి, గఫూర్ ఖాద్రి, దేవలక్ష్మి, లక్ష్మి, వాణి, మంజుల వాణి, జరీనా తదితరులను సన్మానించారు. మృతి చెందిన హెడ్ మాస్టర్ సావనపెల్లి సుదర్శనం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుర్పించారు. వెంకటస్వామి, సముద్రాల ప్రశాంత్, మంద సతీష్, గడ్డం అశోక్, కిషోర్, షంషోద్దిన్,కామ సంపత్, మంద అంజనేయులు, పాల్గొన్నారు.



ఓదెలలో ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

అలాగే 1982 - 83 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు నలభై రెండేళ్ల తర్వాత ఒక చోట కలుసుకున్నారు. ఆదివారం మండలంలోని నర్సయ్యపల్లి విజయ గార్డెన్‌లో వీరు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకుని తమ పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ సందర్భంగా తమ గురువులను సన్మానించుకున్నారు. ఆహ్వాన కమిటీ చైర్మన్ కడారి అశోక్ రావు. మిన్హాజ్ అహ్మద్, టీకే శ్రీనివాస్, హరిక్రిష్ణ, మధుసూదన్, హరికిషన్, రాజయ్య పాల్గొన్నారు.



కమాన్‌పూర్, సుల్తానాబాద్‌లో కలిసిన పూర్వ విద్యార్థులు